Regd. No. H. NL 18
విడిప్రతి 50 పైసలు
శుక్రవారం 8-12-1978

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
ఫోన్ : 649
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీయబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 49

మీ ఆధునికరబ్బరు షెల్లర్లు
అత్యధిక దిగుబడులతో మీకు
అధిక లాభాలు చేకూర్చు
RAWAL (BOMBAY)
"రావల్"
బొంబే కంపెనీవారి
రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
సంతపేట (ఫోన్ 929) నెల్లూరు-1

## ఉద్యమాలను నడపడంలోనేకాదు- నిరోధించడంలోకూడా దిట్టే మనముఖ్యమంత్రి!

### మళ్ళీ తెలంగాణా ఉద్యమమా?

( మా హైదరాబాదు విలేఖరి )

డా. ఎమ్. చెన్నారెడ్డి శపథం చేసుకొని వారించలేకపోతే ప్రత్యేక తెలంగాణా కోసం మళ్ళీ ఉద్యమం ప్రారంభమయ్యే సూచనలు యిక్కడ గోచరిస్తున్నాయి. తెలంగాణకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘంతో పొత్తు పెట్టుకోకుండా ప్రత్యేక ప్రతిపత్తితో కొనసాగడమేకాక, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం యేర్పడితేనే తప్ప తమకు న్యాయం జరగదని పత్రికావిలేకరుల సమావేశాలలో ప్రకటిస్తున్నారు కూడా. నవంబరు ఒకటిన జరిగిన ఆంధ్ర రాష్ట్ర అవతరణోత్సవాలను తెలంగాణా ఎన్. జి. వో.ల సంఘం బహిష్కరించిన విషయం పాఠకులకు గుర్తుండే వుంటుంది.

ఇటీవల ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు కొందరు అధ్యాపకులమీద చేయి చేసుకోవడానికి ప్రాంతీయ భావాలే కారణమని విద్యార్థి వర్గాలవారే చెప్పారు.

ఇదిలావుండగా, తెలంగాణా ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు సమీక్షించడానికి ఒక ప్రత్యేక సలహా సంఘాన్ని యేర్పాటు చేయడం ద్వారా, ప్రత్యేక తెలంగాణా వాదులను శాంతింప చేయడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదేకనుక జరిగితే, సమీక్షాసంఘం పనిచేస్తున్న తీరు తెన్నులపట్ల అసంతృప్తి పేరుతో కానీ, సంఘం సమర్థవంతంగా పనిచేస్తే, అది బయటపెట్టే ప్రభుత్వ వైఫల్యాలు ఆధారం చేసుకొనికానీ ప్రత్యేక తెలంగాణావాదులు ఆందోళన లేవదీసే అవకాశం లేకపోలేదు. దక్షతయున్న చెన్నారెడ్డి సమగ్ర ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కంకణం కట్టుకున్న ఈ దశలో, ప్రత్యేక తెలంగాణా అనేమాటకూడా వినిపించకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోగలరని రాజధాని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ప్రత్యేక తెలంగాణా నినాదానికి స్వస్తి చెప్పి, సమగ్ర ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికే కృషి చేయగలనని డా. చెన్నారెడ్డి రాష్ట్ర శాసనసభ్యులకు హామీ యిచ్చిన విషయం ఈ సందర్భంలో గుర్తుచేసుకొనక తప్పదు. ప్రత్యేక విదర్భ సమస్యమీద యిటీవల మహారాష్ట్ర విధాన సభలో జరిగిన చర్చ, తెలంగాణా వాదులలో కొత్త ఉత్సాహాన్ని కలిగించిందని కొందరంటున్నారు.

చిన్నరాష్ట్రాల యేర్పాటు పట్ల జనతా తన వైఖరిని మార్చుకొనకపోతే, ప్రత్యేక రాష్ట్రాల సమస్యపై దేశంలో రెండు మూడు కొత్త ఉద్యమాలు ప్రారంభమై, యిప్పటికే ప్రమాదస్థాయికి చేరిన శాంతి భద్రతల సమస్య పూర్తిగా ప్రభుత్వాన్ని చేయిదాటిపోయే అవకాశం వుంది. ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సాగిస్తున్న సమ్మెకు నాయకత్వం వహిస్తున్న వారు, ఒక్క ప్రకాశం జిల్లాలో తప్ప, సర్కారు ప్రాంతంలో మిగతా అన్నిజిల్లాలలోనూ పాలిటెక్నిక్ కళాశాలలు వుండగా, తెలంగాణాలోని పదిజిల్లాలలో, మూడుజిల్లాలలోమాత్రమే పాలిటెక్నిక్ విద్యాసంస్థలున్న విషయాన్ని వెలుగులోకి తెచ్చి, ఒకందుకు మొదలైన సమ్మెను మరొక దిక్కుకు మళ్ళించే ప్రమాదం వున్నదనికూడా రాజకీయాలలో

—కొరవ 6 వ పేజీలో

స్వీట్ న్యూస్! హాట్ హాట్ న్యూస్!

మీకోసం మళ్ళీ వస్తూంది.
రకరకాల, నవరసాల రుచులు తెస్తూంది
మిమ్మల్ని మరింతగా మురిపిస్తూంది!

మంజూ స్వీట్సు
జొన్నలగడ్డవారివీధి :: నెల్లూరు.

మీకు నచ్చిన స్వీట్స్, సావరీస్
మీరు మెచ్చే రుచులలో
అందిస్తుంది

హోటల్ మంజూ ఆవరణంలో —
మునుపటి స్టాల్ లోనే

తే 10-12-78 ది పునఃప్రారంభం

హాయ్ హాయ్! మంజూ మిఠాయ్!

నిరుద్యోగినులకు
మీకో స్వంతగ్రంథాలయ పథకంలో సభ్యులను చేర్పించుటకు నెల్లూరు మొ॥ కేంద్రాలలో తగిన నైపుణ్యము విద్యార్హతగల స్త్రీలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. వెంటనే దరఖాస్తులు పంపండి. ప్రతి తాలూకాయందు సబ్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను.
కల్పన బిజినెస్
బుక్ డిస్ట్రిబ్యూటర్స్
సుబేదారుపేట - నెల్లూరు




శ్రీ లక్ష్మీ నృసింహాయనమః
శ్రీ వేదగిరి లక్ష్మీ నృసింహస్వామి



కోటి తులసి బిల్వ దళార్చన
— ఈ వారం ఉభయ దాతలు —

తే 10-12-78 ది శ్రీ మాదాల బాలతిమ్మయ్యగారు
(మరియు మిత్రబృందం)
తే 11-12-78 ది శ్రీ వాకాటి కన్నయ్యగారు
(మరియు మిత్రబృందం)
తే 12-12-78 ది శ్రీ వేమిరెడ్డి సుందరరామిరెడ్డిగారు
దేవరపాలెం
తే 13-12-78 ది శ్రీ విరుపూరు శ్రీనివాసులురెడ్డిగారు
నార్తురాజుపాళెం
శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డిగారు
తే 14-12-78 ది శ్రీ పోలిరెడ్డి దశరథరామిరెడ్డిగారు
పిడతాపోలూరు
తే 15-12-78 ది శ్రీ ఆనం గోపాలకృష్ణారెడ్డిగారు
రంగమహల్ అండ్ శేషమహల్ ప్రొప్రయిటర్స్
తే 16-12-78 ది హోటల్ 'స్వప్న' భాగస్తులు, నెల్లూరు.
తే 17-12-78 ది శ్రీ యర్లపల్లి గోవిందుశెట్టిగారు, నెల్లూరు.
తే 18-12-78 ది శ్రీమతి చిరమన రుక్మిణమ్మగారు, నెల్లూరు.
శ్రీ జక్కా రంగారెడ్డిగారు, జెజెపేట.
తే 19-12-78 ది శ్రీ జక్కా వెంకట్రామిరెడ్డిగారు, నెల్లూరు.

# రైతు దుఃఖం దేశానికి క్షేమంకాదు!

ప్రభుత్వంలో వున్నవారందరూ రైతు బాంధవులే అయితే, పండించిన పంట గిట్టుబాటు ధరకైనా అమ్ముకుందామని ముందుకొచ్చిన రైతు యిన్ని అగచాట్లు ఎందుకు పడవలసివస్తోంది?

ఇటీవల హైదరాబాద్‌లో పత్తి ఉత్పత్తి వాణిజ్య సమస్యలు చర్చించడానికి ఒక సదస్సు ప్రారంభమైనప్పుడు పత్తితోపాటు, ధాన్యం, పొగాకు, చెరకువంటి వాణిజ్య పంటల మార్కెటింగ్ సమస్యకూడా వేదిక బయట ప్రస్తావనకొచ్చింది.

సమావేశమైన రైతులతో అధికారులు యిష్టాగోష్టిగా మాట్లాడినప్పుడు ధాన్యంతో సహా యితర వాణిజ్య పంటలను అమ్ముకొని కనీసం పెట్టుబడి సొమ్మునయినా రాబట్టుకోవాలని రైతులుచేస్తున్న ప్రయత్నాలు యెట్లా వమ్మవుతున్నాయో తెలిసింది.

రాష్ట్రంలోని పొగాకు వ్యాపారులవద్ద సుమారు ముప్పయికోట్ల రూపాయల విలువైన పొగాకు నిలువలున్నాయి. అవి గత సంవత్సరం పంటకు చెందినవి. ఈ సంవత్సరంకూడా పొగాకుపంట బాగా వున్నదని రైతులు చెపుతున్నారు. ఈయేటి

**హైదరాబాదు సదస్సు**
(మా హైదరాబాదు విలేఖరి)

పంటని ఎవరికి ఎట్లా అమ్మాలో పొగ తోటలు పెంచిన రైతులకు అంతుబట్టడం లేదు. నిలువలు పేరుకుపోయివుండగా కొత్తగా మళ్లీ పొగాకు కొనడానికి వ్యాపారులు ముందుకువస్తారా? అసలు పొగాకు నిలువలు యెందుకున్నాయి? ఈ ప్రశ్న వ్యాపారులనడిగితే, వారు కేంద్ర ప్రభుత్వాన్ని వేలెత్తిచూపుతున్నారు. పొగాకు ఎగుమతులమీద కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం విపరీతంగావున్న కారణంగా మనధరలు ఇతరదేశాల పొగాకు ధరలకంటే యెక్కువగా వుంటున్నవి; ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ పొగాకుకు అంత గిరాకీ వుండటం లేదు; సరుకు కదలడంలేదు.

పత్తి పండించే రైతుల సమస్యకూడా విషమంగానేవుంది. రాష్ట్రంలో సుమారు నాలుగులక్షల హెక్టార్లలో, యేటా మూడు లక్షల బేళ్ళ పత్తి ఉత్పత్తి అవుతుంది. ఈ సంవత్సరం పత్తికాయలు విరగకాశాయని తెలుస్తోంది. ఇప్పటికే కేంద్రప్రభుత్వం దగ్గర సుమారు 25 లక్షల బేళ్ళ పత్తి మిగులు నిలువలున్నాయి. పత్తి అభివృద్ధి సంస్థ రేపు రానున్న పంటని కొనగల స్థితిలోవుందా అంటే, అదీ అనుమానమే. యూరపుదేశాలు వస్త్రోత్పత్తికి కృత్రిమ

–కొరవ 8వ పేజీలో



గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో నెహ్రూ జయంతినాడు పుస్తక ప్రదర్శనాన్ని కలెక్టరు బి. గోపాలరావు ప్రారంభించి ఉపన్యసిస్తున్నారు. వేదికమీద ఆసీనులై వున్నవారు యెంగళ్ల వెంకటేశ్వరరావు, జిల్లాజడ్జి పి. వి. రంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎ. హరిశ్చంద్రారెడ్డి.

## పల్లవుల కాలంలో నెల్లూరు సీమ

**మల్లంపల్లి సోమశేఖరశర్మ పరిశోధనా శకలం**

బిద్వికి మైలుదూరాన వప్పేరు వద్ద సత్యవోలు వెంకటసుబ్బారెడ్డికి పొలమున్న తవ్వకంలో దొరికిన రాగిరేకులను బెజవాడ గోపాలరెడ్డి, కోలవెన్ను రామకోటేశ్వరరావుల ద్వారా మల్లంపల్లివారు సేకరించి పరిశోధించారు. వీటిమీద సంస్కృత అక్షరాలు చెక్కివున్నారు. లేఖకుడు 'రహస్యాధికృతు'డైన అచ్యుతుడు. రాజాజ్ఞమేరకు లిఖించాడు. ఇవి దానపత్రందాత సింహవర్మ. అతడు మహారాజ బిరుదాంకితుడు. విదువట్టి గ్రామాన్ని బ్రహ్మదేయంచేసి దేవభోగాలుతప్ప తక్కిన పొలాలన్నిటిమీదనూ పన్నులేవీలేకుండా విష్ణుశర్మఅనే ఒక బ్రాహ్మణుడికి దానంచేశాడు. ఈశాసనాన్ని ప్రకటించింది 'విజయపద్దుక్కరాధిష్ఠానం' నుంచి.

పల్లవ రాజవంశంలో దానపత్రాల భాషనుబట్టి సంస్కృత దానపత్రాల రాజులని, ప్రాకృత దానపత్రాల రాజులని, రెండుశాఖలను చరిత్రకారులు యిదివరకే గుర్తించివున్నారు. సింహవర్మ మొదటిదానికి చెందినవాడు. ఈపేరుగల రాజులు ముగ్గురు కనిపిస్తున్నారు. ఈ దానంచేసిన సింహవర్మ రెండవ సింహవర్మ కావచ్చు. ఇతడు క్రీ. శ. 485 లో రాజయ్యాడు. ఈ దానకాలం శాసనంలో లేదు. కాని, క్రీ. శ. 494-495 మధ్యకాలంలో చేసివుండాలి.

"విజయ పద్దుక్కరాధిష్ఠానం' అనే స్థలానికి "వట్టిగామం" అనికూడా పేరు. ఇది "ముండరాష్ట్రం"లోనిది. ఈరాష్ట్రంలోని ఇతర స్థలాలనుండి మరికొందరు పల్లవరాజులు దానపత్రాలను ప్రకటించివున్నారు. యువ మహారాజ విష్ణుగోపుడు [illegible], అతని కుమారుడైన మొదటి సింహవర్మ [illegible] దానంచేశారు. ఇదికూడా ఆ రాష్ట్రంలోనే [illegible] దక్షిణ దిక్కుల్లో "సప్తయోగ" అనే నది సాగుతూ చెప్పడం జరిగింది. సప్తయోగానదికి ఉత్తరాన, [illegible] "[illegible]ష్ట్రం" [illegible] పాడుగ్రామాన్ని [illegible] దానం [illegible] రాగిరేకు

-కొరవ 10వ పేజీలో




20% అధిక శక్తి
అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.
కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ
సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

# నెల్లూరుతాలూకాలో భూమి పంపకం పూర్తి అయిందట!

నెల్లూరుతాలూకా భూపంపకం సలహా సంఘ సమావేశం 27 తేది తాలూకాఫీసులో జరిగింది. డిప్యూటీకలెక్టరు శ్రీ వక్క నారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

చెరువు గర్భపు భూములు, వివాదంలో వున్న మిగులు భూములు తప్ప నెల్లూరు తాలూకాలో భూపంపక కార్యక్రమం పూర్తి అయిపోయిందని డిప్యూటీ కలెక్టరుగారు చెప్పారు. చెరువుల్లోని భూములకు పి. డబ్ల్యు. డి. శాఖ అనుమతి పొందవలసి వున్నదన్నారు.

తాలూకాలో నవంబరు 27 తేది వరకు మిగులు భూమి మాగాణి 953 ఎకరాలు; మెట్ట 7556 ఎకరాలు—మొత్తం 8509 ఎకరాలు ప్రభుత్వ ఆధీనం 1-7-78నుండి 484 ఎకరాల 62 సెంట్లు పంపక మైనట్లు లెక్కలు చూపారు. 216 ఎకరాల 82 సెంట్లు ఇంకా పంపిణీ చెయ్యవలసి వున్నట్టు కూడా చెప్పారు.

ఈ కమిటీ మరు సమావేశం డిసెంబరు 27 తేది సాయంత్రం జరుగుతుంది.

### ఈదగాలి లెట్లు

ఉన్నవాళ్ళ ఇళ్ళలో దీపాలు వెలుగుతూ అనుభవిస్తుంటే, లేని పేద సాద లేదు. ఈకరెంటుకు వున్నసాలు తప్ప దీనివల్ల ఉపయోగములేదని మాకెవ

—కొరవ 11 వ పేజీలో

# బోర్డు మారిందికాని రాతమారని ఒంగోలు ఆస్పత్రి!

ఒంగోలు జిల్లాఆస్పత్రి పరిస్థితిని గూర్చి ఒక్కమాటలో చెప్పాలంటే బోర్డు మారిందికాని రాతమాత్రం మారలేదని చెప్పాలి!

తాలూకాఆస్పత్రిగా వున్నదాన్ని జిల్లా ఆస్పత్రి చేశారు. వరిధి పెంచారుకాని, వసతులుపెంచలేదు. పరికరాలు సమకూర్చారుకాని, వాటిని ఉపయోగించే వాళ్లను వరకులేదు. ఒంగోలు జిల్లాఆస్పత్రి దీనంగా, దౌర్భాగ్యంగా, దిక్కులేనితనంగా, అనాథగా, పేదగా సాక్షాత్కరిస్తుంది.

—కొరవ 11 వ పేజీలో

## జిల్లావార్తలు

…సత్ర స్తంభాలు చూసుకొని సంతృప్తి పడవలసి వస్తుంది. 1977 మార్చిలో శాంక్షనైతే ఈనాటికి విద్యుత్‌లైట్లు లేకపోవడం సిగ్గుచేటైన విషయం అంటున్నారు గ్రామస్తుడు శ్రీ పి. మాధవరెడ్డి.

ఏ. వి. రెడ్డిగారి నెల్లూరు విద్యుచ్ఛక్తి శాఖ గ్రామస్తుల అసంతృప్తి గమనించాలి!

### తుమ్మగుంట- విడవలూరు రోడ్డు!

విద్య, వైద్య, వ్యాపారాలకు రామతీర్థం రోడ్డులోని చౌకచర్ల, తుమ్మగుంట, దంపూరు, వావిళ్ళ గ్రామాలకు, వీటికి అనుబంధంగావున్న హరిజన గిరిజన కాలనీలకు విడవలూరుతోనే సంబంధం. కాని తుమ్మగుంట నుండి విడవలూరుకు రోడ్డులేదు. దీనివల్ల పేదవారి ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. కలెక్టరు గోపాలరావుగారు విడవలూరు వార్షికోత్సవానికొచ్చినపుడు ఈ రోడ్డును వాగ్దానం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే నెల్లూరునుండి విడవలూరుగుండా తుమ్మగుంటకు బస్సౌకర్యం ఏర్పడే అవకాశంకూడా వుంటుంది. కలెక్టరుగారు మరచిపోకుండా తన వాగ్దానాన్ని నెరవేర్చాలని బి. పట్టాభిరామయ్య, కె. పుల్లయ్యగారలు కోరుతున్నారు.

### రైతుశిక్షణ శిబిరాలు

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణ శిబిరాలంటూ వివిధ ప్రదేశాలలో జరుగుతున్నాయి. ఇటీవల ఇల్లూరు, రామతీర్థంలలో జరిగాయి. డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం వీటిని ఏర్పాటు చేస్తున్నారు.

ఈ శిబిరాలవల్ల కలుగుతున్న ప్రయోజన మేమిటో, వాళ్లిక్కడ శిక్షణ పొందింది ఎంతవరకు వుపయోగపడ తున్నదో శిక్షణ పొందిన రైతు ఎవరైనా వ్రాస్తు కలిగితే సంతోషిస్తాము. …కుటుంబాలు ఇటువంటి శిబిరాలు, శిక్షణల్లో సమ్మరం




మీ పిల్లలకు అవసరం
మీ పంటకు అవసరం
మీ ప్రేమ అవసరం
విజయ్

పిల్లలాగానే మీ పైరుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే నత్రజని, భాస్వరం, పొటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేయాలి. మీ పంటల నుండి అధికదిగుబడి పొందటానికి విజయ్ కాంప్లెక్స్, విజయ్ యూరియాలను ఎన్నుకోండి.

నెల్లూరు జిల్లాలో పండించే వరిపంటకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లు సరియైన పాళ్ళలో వున్న విజయ్ 17-17-17 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దదిఆధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి. విజయ్ ఎరువుల గురించి పూర్తివివరాలకు ఈ క్రిందివారిని సంప్రదించండి:

రీజియల్ మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS





## అల్లీపురం - అమెరికా సంబంధం

# స్వర్ణలత - వేణుగోపాలరెడ్డి కళ్యాణం

అల్లీపురం రైతుకుటుంబీకులు, ఔదార్య మూర్తి, జిల్లాలో గొప్ప కోళ్ళపెంపక కేంద్ర నిర్వాహకుడు శ్రీ పాక్కి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి జ్యేష్ఠపుత్రిక సౌభాగ్యవతి స్వర్ణలత కల్యాణమహోత్సవం తిరుచానూరు పద్మావతి కల్యాణమండపంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది.

వరుడు– న్యూయార్కులో ఇండస్ట్రియల్ ఇంజనీరుగా ఉద్యోగిస్తున్న శ్రీ అల్లె వేణుగోపాలరెడ్డి యం. యస్.

శాశ్వతంగా అమెరికాలో స్థిరపడిపోయిన కోవూరు తాలూకా వంచేరు గ్రామస్థులు అల్లె వెంకటసుబ్బారెడ్డిగారి తృతీయపుత్రుడే చిరంజీవి వేణుగోపాలరెడ్డి. ఈయన సోదరులు శ్రీ రమణారెడ్డి, శ్రీ వెంకటకృష్ణారెడ్డి అమెరికాలో మున్నతోద్యోగాలు నిర్వహిస్తున్నారు.

ఒక ప్రసిద్ధ రైతుకుటుంబం సుప్రసిద్ధ విద్యాధికులతో వియ్యం నెరపింది. అల్లీపురానికి అమెరికాకు అనురాగబంధం పెనవేసింది. ఈ వివాహ మంగళయోగం నిజంగా మణికాంచన సంయోగం.

అల్లీపురంలో అమ్మాయి వెలుగు, తరలివసంబరాలు అశేష బంధుకోటికి ఆనందకందాలు. ఆ విద్యుద్దీపాలంకరణలు! ఆ బాణసంచా వేడుకలు! అహో! అల్లీపురంలో అకాలికమైన దివ్యదీపావళీ వర్ణశోభలు ఆవిష్కరించాయి!!

అంతకంతకూ మించి, ఆదరాభిమానాలతో అల్లీపురమంతా ఏకమై ఈ శుభ కార్యం జరిపించిందంటే వెంకటసుబ్బారెడ్డి గారి సౌహార్ద్రము, సామరస్యము ఎలాంటివో ఎంతటివో ఊహించుకోవచ్చు.

26 తేది ఆదివారం పద్మావతి సన్నిధానంలో అంగరంగవైభవంగా, సాంగ మంగళంగా స్వర్ణలత పెళ్ళిజరిగింది.

శరల్లక్ష్మితో అమరి వెలుగు సయ్యాట లాడింది, ఆనంద తైలాభిషిక్త గద్దెకట్టి వాత్సల్యం సల్పింది. వధూవరులు నీలాకాశ్శపు వలె చూడముచ్చటగా పెళ్ళిపీటలమీద ఆసీనులైనారు.

కల్యాణమండపం నవ వసంత నిలయమై, మంగళతూర్య నినాదాలు మధురఝంకారమై కనులకూ, వీనులకూ పసందైన విందులు సమకూర్చాయి.

మద్రాసు విజయాధినేత శ్రీ బి. నాగిరెడ్డి అధ్యక్షంలో జరిగిన ఈ పరిణయ మహోత్సవానికి శ్రీ ఆనం వెంకటరెడ్డి వంటి ప్రముఖనాయకులు విచ్చేసి నూతన దంపతులను మనఃపూర్వకంగా ఆశీర్వదించారు. కళ్యాణకూటం వేలాది బంధుమిత్ర పరివారంతో కిటకిటలాడిపోయింది.

వధువుతండ్రి వెంకటసుబ్బారెడ్డి, తల్లి శ్రీమతి లలితమ్మగారు, తాత శేషరెడ్డి అల్లీపురం రామాలయ ధర్మకర్తలు. ధర్మబుద్ధిగలవారు. వెంకటసుబ్బారెడ్డి దంపతులు నాలుగు రామపట్టాభిషేకాలు జరిపి విస్తారంగా అన్నదానం చేసినవారు, ఔదార్యము, ఆస్తికత వున్నవారు. వీరి ఆదరణను, ఆప్యాయతను, మాటమన్ననకూ ఎన్నడూ ఏలోటూ వుండదు. అందరినీ షడ్రసోపేతమైన విందుభోజనాలతో సంతృప్తి పరచారు.

పెళ్ళి నూరేళ్ళపంట కనుకనే పెద్దలు కూకటులు గాలించి నిర్ణయించిన సంబంధమిది. శుభావహంగా గార్హస్థ్య జీవితంలో తొలిసారిగ చేతులు గల్పుతున్న ఈ నవ దంపతులు ఆదిదంపతులవలె అన్యోన్యానురాగంతో కలకాలం చల్లగా వర్ధిల్లాలనీ, ఆదర్శప్రాయంగా మనుగడ సాగించాలనీ ఆకాంక్ష.

అలమేలుమంగమ్మ అమ్మ కరుణాకటాక్షముల్
'స్వర్ణలత'కిడుగాక! సకలసౌభాగ్యాలు,
వెంకటాద్రీశ్వరుడు 'వేణుగోపాలునకు'
స్థిరత రభ్యుదయాలు చేకూర్చుగాక!

ఆకాశమ్.



వధూవరులతో వధువు తల్లిదండ్రులు - వెంకటసుబ్బారెడ్డి, వేణుగోపాలరెడ్డి, స్వర్ణలత, లలితమ్మ.



వివాహ వేదిక మీద స్వర్ణలత – వేణుగోపాలరెడ్డి. వెనుక వధువుతండ్రి పాక్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, విజయ శ్రీ నాగిరెడ్డి.



వధూవరులకు సేస పోస్తున్న శ్రీ ఆనం వెంకటరెడ్డి

ADVT.

# స్వర్గీయ వేమారెడ్డి సుశీలమ్మ

(చెర్లోపాళెం)

## 8-12-78 తేది ద్వితీయ వర్ధంతి

అమ్మా! నీవు స్వర్గస్థురాలై...కాదు...కాదు...నన్ను దిక్కులేని అనాథను చేసిపోయి ఒక్క సంవత్సరమైంది. నీవు ఇంటిలో తిరుగుతున్నట్టుగా వుంది. పలుకరిస్తున్నట్టుగా వుంది. కాని నీవు కనిపించవు. వినిపించవు. ఎటుచూసినా నీ జ్ఞాపకాలే! ఆబాధ భరించలేక నీవులేని ఆ ఇంటిలో నేనుండలేక చాలా దూరతీరాలకు వచ్చేశానమ్మా!

అమ్మా! నవ్వుతూ నవ్విస్తూ బ్రతుకుతున్న నన్ను చూసి నా మిత్రులు బంధువులు నిన్ను మర్చిపోయానని అనుకో వచ్చు. కాని నీలాంటి కన్నతల్లిని మరచిపోవడమా? నీలాంటి కన్నతల్లిని నేను మరచిపోతే నాజీవితం నాశనమై పోదూ? నా భార్యాబిడ్డలు, బంధువులు, మిత్రులు వీరంతా ఒకఎత్తు, నీవుమాత్రమే ఒకఎత్తు, నీతో వీళ్ళెవ్వరూ సరి తూగరమ్మా! నీవులేనిలోటు నాకు ఈజన్మలో ఎవ్వరూ తీర్చలేరు!

అమ్మా! నీవు నాపై చూపినజాలి, ఆప్యాయత, ఆదరణ అడుగడుగునా గుర్తుకొచ్చి హృదయం ద్రవించిపోతుంది. మరి ఎప్పుడైనా ఒంటరిగా కూర్చున్నప్పుడు నీజ్ఞాపకాలతో హృదయం ఘోషించిపోతుంది. గంటలతరబడి కన్నీళ్ళు కార్చినంతప్పితే ఏమిచెయ్యలేని నిస్సహాయుడనైపోయానమ్మా!

అమ్మా! నీకు నేను ఏమిచెయ్యలేకపోయాననేబాధ బ్రతికున్నంతకాలం గుండెల్లో రగిలే విషాదాగ్నిగా, మానని ఎర్రని గాయంగా మిగిలిపోయింది!

అమ్మా! నీవులేని ఈకొద్దిసమయంలోనే నాకు చాలాఅన్యాయం జరిగిపోయింది. నాకిప్పుడనిపిస్తూంది, నీవు నాకు చిన్నతనంలోనే దూరమైపోయివుంటే నాబ్రతుకు ఎంతహీనంగా తయారైవుండేదోనని! నాకు అన్యాయం జరిగినా పరవాలేదమ్మా, నీ ఆశీర్వాదం, భగవంతుడి దయవుంటే అవే నాకు కొండంతబలం!

అమ్మా! నీఆశయాలు నెరవేర్చేందుకు అహర్నిశలూ ప్రయత్నించేస్తున్నా. ఇందులో గెలుపో? ఓటమో? కానీ గెలుపొందేట్టు ఆశీర్వదించమ్మా!

చూశావమ్మా! నీకు యేమిచెయ్యలేకపోవడమేగాక, స్వర్గస్థురాలై ఆపరలోకాలలో వున్నప్పుడుకూడ నీ ఆశీర్వచనాలు కావాలని కోరుకుంటున్నాడమ్మా నీ ప్రియతనయుడు!

ఓ భగవంతుడా!

నేను నిన్ను గుళ్ళు గోపురాలడగలేదు. మణి మాణిక్యాలడగలేదు. రత్నరాసులడగలేదు. కానీ మరొక్క జన్మలో ఆతల్లికి తనయుడనుగా జన్మించేట్టుచేసి, ఆతల్లికి సేవచేసేభాగ్యం కల్గించమని నేను నిన్ను ప్రార్థిస్తున్నా నయ్యా! నాకోర్కె మన్నించవూ?

—నిరంజన్.


## అడ్రసు మార్పు TEXMO

మేము సుబేదారుపేటరోడ్డునుండి కోఆపరేటివ్ బ్యాంకు ప్రక్కనఉండులో [సుందరరాజులు అండ్ కో ప్రక్కన] 9.12.78 నుంచి మా స్వంతభవనములో వ్యాపారం ప్రారంభించుచున్నాము. మా అభిమానులు దీనినే స్వంత పిలుపుగా భావించి విచ్చేసి మమ్మాశీర్వదించప్రార్థన.

వందనాలతో

మీ

నారాయణ

జయలక్ష్మి ట్రేడర్స్

ఫోను: 1896

డిస్ట్రిబ్యూటర్సు:

టెక్స్‌మో

మోటార్లు, పంపులు, మోనో బ్లాకులు,

పిస్టనుపంపులు వగైరాలు




నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి

మా కనుల వెలుగు

మాకు 21-11-78 తేది దూరమై పరలోకము చేరెను.

ఆ ప్రేమాస్పదుని పవిత్రాత్మకు

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

13-12-78 తేది నిలుపు

14-12-78 తేది ఎత్తురేపు

ప్రకాశంజిల్లా, ఉలవపాడు సమీపమున వాక [గురువారెడ్డిపాళెం] గ్రామములో స్వగృహమున జరుగును.

కాన తెలుపడమైనది.

— ఇట్లు —

భార్య:

నల్లపరెడ్డి ప్రమీలమ్మ

తల్లి-తండ్రి:

నల్లపరెడ్డి రుక్మిణమ్మ

,, చెంచురామిరెడ్డి

సోదరులు:

నల్లపరెడ్డి గురవారెడ్డి

,, వేణుగోపాలరెడ్డి

మామ:

యల్. వి. రమణారెడ్డి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A. P.)